అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు : 04

# సంక్లిష్టమైన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి
- రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన రెవెన్యూ అధికారులు



వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

చాలా రోజులుగా పరిష్కారం కానీ సంక్లిష్టమైన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు ఆయా గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. పట్టణంలోని శ్రీశంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన రెవిన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. ఈ సర్వీసెస్, పిజిఆర్ఎస్, ల్యాండ్ అక్విజేషన్, సర్వీస్ మ్యాటర్స్, కోర్టు కేసులు, 22 ఏ కేసులు, చుక్కల భూమి తదితర అంశాలపై ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలంటే కింది స్థాయి అధికారుల నుండి సమస్యలపై స్పష్టత వుండాలన్నారు. ఇకనుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడవ అతిపెద్ద జిల్లాగా వుందని, దీంతో పిజిఆర్ఎస్ అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. గతంలో తాను జాయింట్ కలెక్టర్‌గా పని చేస్తున్న సమయంలో దాదాపు 400 అర్జీలు వచ్చేవని, ఇప్పుడు కూడా అంతే స్థాయిలో అర్జీలు వస్తున్నాయని వాటికి రెవెన్యూ సిబ్బంది జవాబు దారితనంతో పరిష్కారం చూపాలన్నారు. రెవెన్యూ శాఖలోని వీఆర్ఓ, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ తదితరులకు త్వరలోనే పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, ఆర్డీఓ వసంతబాబు, ఎస్‌డిసి ఆనంద్, సర్వే ఏడి రూప్లానాయక్, కలెక్టరేట్ సూపరిండెంట్లు యోగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఆర్డీఓ శ్రీనివాస్, ఆయా డివిజన్ మండలాల తహశీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**పిజిఆర్ఎస్ అర్జీని క్షేత్రస్థాయిలో తనిఖీ :**

మండలంలోని నక్కనదొడ్డి గ్రామంలో పిజిఆర్ఎస్ అర్జీని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అర్జీదారుని భూ విషయమై సమగ్ర పరిశీలన చేశారు. వి.మునేనాయక్ అనే అర్జీదారుడు ప్రజా సమస్యల పరిష్కారవేదికలో సర్వేనెంబర్ 342లో ఎల్‌పిఎం నెంబర్ 1214లో విస్తీర్ణంలో 84.94 ఎకరాలకు 4 ఎకరాల భూమికి హద్దులు చూపించి, అసైన్మెంట్ సబ్ డివిజన్ చేయాలని అర్జీని సమర్పించారు. ఈ విషయంపై చుట్టుపక్కల రైతులను, సంబంధిత రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయి సమాచారం తెలుసుకున్న కలెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ప్రకారం నోటీసులు జారీ చేసి సబ్ డివిజన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహశీల్దార్ రమాదేవి, ఆర్ఎస్ డిటి షెక్షావలి, విలేజ్ సర్వేయర్ శ్రావణి, వీఆర్ఓ విశ్వనాథ్ పాల్గొన్నారు.

# జగన్ టూర్ హెలికాప్టర్ పైలెట్, కోపైలెట్‌లను నాలుగు గంటలపాటు సికేపల్లి పోలీస్ స్టేషన్లో విచారణ

- ఎన్నో ప్రశ్నలు సంధించిన పోలీసులు - అన్నింటికీ సమాధానం ఇచ్చిన పైలెట్లు
- మీడియా ప్రతినిధులు దగ్గరికి రానివ్వని పోలీసు బృందాలు - విచారణ తర్వాత ఎస్కార్ట్‌తో పైలెట్లు బెంగళూరుకు వెళ్లారు







చెన్నై కొత్తపల్లిలో రామగిరి సర్కిల్ పోలీస్ స్టేషన్ దృశ్యం, పోలీస్ స్టేషన్ దగ్గర బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు , సికేపల్లి పోలీస్ స్టేషన్కు కు ప్రత్యేక వాహనాల్లో పైలెట్లు వస్తున్న దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త బ్యూరో)**

వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. ఆహెలికాప్టర్‌కి సంబంధించి న పైలెట్, కోపైలట్‌లను శ్రీ సత్యసాయి జిల్లా రాప్తా నియోజకవర్గం సికేపల్లి మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో బుధవారం పోలీసులు నాలుగు గంటల పాటు విచారించారు. మీడియా ప్రతినిధులను పోలీస్ స్టేషన్ ప్రాంతానికి అనుమతించకుండా జగన్ టూర్ లో దెబ్బతిన్న హెలికాప్టర్ కు సంబంధించి, ఎలిపాడ్ లో జరిగిన సంఘటన సంబంధించి ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సికేపల్లి పోలీస్ స్టేషన్ సిఐ శ్రీధర్ నేతృత్వంలో సికేపల్లిపోలీసులు ప్రత్యేకం గా పైలెట్, కో పైలెట్ లను దాదాపు 28 ప్రశ్నలు వేసి వివరాలు తెలుసుకున్నట్లు తెలియ వచ్చింది. హెలికాప్టర్లో ఏఏ విభాగాలు దెబ్బతిన్నాయి? హెలికాప్టర్లో వైఎస్ జగన్ ఎందుకు వెళ్ళలేదు? హెలికాప్టర్ దెబ్బతిన్నప్పుడు మీరు ఎలా వెళ్లారు? డెస్టినేషన్ పాయింట్‌కు వెళ్లారాలేదా? కుంటిమద్ది ఎలిపాడ్‌లో నాయకులు, కార్యకర్తలు హెలికాప్టర్ పై దాడిచేశారా ? ఇలాంటి పలుప్రశ్నలను పోలీసు లు వేసినట్లు తెలిసింది.. పైలెట్లు పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారని ఇచ్చార ని, అయితే విచారణ సంబంధించి పూర్తి వివరా లు బహిర్గతం చేయలేదు. విచారం తర్వాత పోలీసుల దగ్గరుండి పైలెట్, కోపైలట్లను ఎస్కార్ట్ వాహనంలో ఎక్కించి బెంగళూరుకు పంపినట్లు తెలియ వచ్చింది.. దీంతో ఇటు పోలీసులు గానీ, అటు పైలెట్లుగాని మీడియా ముందుకు రాకపోవ డం గమనించదగ్గ విషయం.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల ఎనిమిదో తేదీన ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ బుధవారం సాయంత్రం ముగిసింది. బెంగళూరు లోని చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ పైలెట్, కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు పోలీసులు విచారించడం చర్చనీ యాంశం గా మారింది. పోలీసులు అంతసేపు ఏమి ప్రశ్నిం చాలన్నది తెలియాల్సి ఉంది.. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణ హత్యకు గురయ్యారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేశారు. వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిను చూసేందుకు వేలాది గా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కుంటిమద్ది హెలిపాడ్ వద్ద కు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాగానే.. హెలికాప్టర్ ను వేలాదిమంది చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింది. విషయాన్ని గుర్తించిన పైలెట్... తిరుగు ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తీసుకెళ్లలేమని చెప్పి హెలికాప్టర్ లో వెనుతిరిగారు. ఈ పరిణామాల నేపథ్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాపిరెడ్డి పల్లి గ్రామం నుంచి బెంగళూరు కు రోడ్డు మార్గం ద్వారా వెళ్లారు. ఇందులో భాగంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ పైలెట్ అనీల్ కుమార్, కో పైలెట్ శ్రేయాస్ జైన్ లకు రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న పైలెట్, కో పైలెట్ ఈరోజు విచారణ కు హాజరయ్యారు. హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన వెనుక కుట్ర దాగి ఉందని అందుకే ప్రభుత్వం పుట్టి స్థాయిలో విచారణ జరిపిస్తోందని టిడిపి వర్గాలు చెబుతుండగా ఈ ఘటన ఆధారంగా రాబోయే రోజుల్లో వైయస్ జగన్ పర్యటన లను అడ్డుకునేందుకు ప్రభుత్వం యోచిస్తోందని వైసిపి వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి..

# సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్లపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్లు సృష్టించి ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు గుర్తుతెలియని వ్యక్తులు పాల్పడుతున్నారని నకిలీ అకౌంట్లపై ఉద్యోగులు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా వుండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. సహ ఉద్యోగులైనా, తెలిసినవారైనా నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బులు పంపరాదన్నారు. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్లు సృష్టించి డబ్బులు అడుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, జిల్లాలో ఒక మున్సిపల్ కమీషనర్, ఒక తహశీల్దార్, ఇతర ఉన్నతాధికారుల నకిలీ అకౌంట్లను సోషల్ మీడియాలో సృష్టించి డబ్బులు కావాలని అడగడం జరిగిందన్నారు. ఈ విషయమై ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా వుండాలన్నారు. పూర్తిగా నిర్ధారించుకున్న తరువాతే డబ్బులు పంపాలని సూచించారు. తెలిసినవారైనా, సహ ఉద్యోగులైన మెసేజ్‌లు వచ్చిన వెంటనే డబ్బులు పంపరాదని, వారితో ఫోన్లో మాట్లాడి నిర్ధారించుకోవాలని, నకిలీ అకౌంట్ల విషయమై తమ పొరుగు వారికి కూడా తెలియచేయాలన్నారు. ఎవరికైనా సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ల నుండి మెసేజ్‌లు వచ్చిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. పలు సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వుండాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# చైన్ స్నాచర్ల ముఠాల పట్టివేత...

- నలుగురు అంతర్ జిల్లా చైన్ స్నాచర్లను అరెస్ట్ చేసిన అనంతపురము పోలీసులు
- 32.40 లక్షల విలువచేసే 36 తులాల బంగారు నగలు, మూడు బైకులు స్వాధీనం
- పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమింగ్ ల జోలికెళ్లి అప్పులపాలై చైన్ స్నాచర్లగా అవతారమెత్తి పోలీసులకు చిక్కిన వైనం





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జగదీష్ , స్వాధీనం చేసుకున్న బంగారు నగలతో జిల్లా పోలీసు అధికారులు

**అనంతపురం, ఏప్రిల్ 16, (ప్రభాత వార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ఆదేశాల మేరకు చైన్ స్నాచింగ్ నేరాలకు అనంతపురం పోలీసులు చెక్ పెట్టారు. 32.4 లక్షలు విలువ చేసే 36 తులాల బంగారు నగలను, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు పోలీస్ అధికారులు , సిబ్బంది బృందాలు బృందాలుగా ఏర్పడి చైన్ స్నాచర్స్ ముఠాలను చర్యల గుట్టు రట్టు చేశారు . బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి చైన్ స్నాచర్ల ముఠా అరెస్టు, తదితర వివరాలను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ వెల్లడించారు. అరెస్ట్ అయిన నింధితుల వివరాలు ,, తదితర పూర్తి వివరాలను జిల్లా ఎస్పీ ఇలా వివరించారు.(1) అనంతపురంలోని రాజీవ్ కాలనీ చెందిన కె.పంపాచారి నరేశ్, ఒక కార్పెంటర్ తో పాటు డ్రైవింగ్ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. పేకాట, క్రికెట్ బెట్టింగ్ లకు అలవాటు పడి సంపాదన అంతా ఈ వ్యసనాలకే ఖర్చు పెట్టేవాడు. కుటుంబ పోషణ, తన వ్యక్తిగత అవసరాలు తీర్చుకోవడానికి చైన్ స్నాచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. (2) అనంతపురంలోని రాయల్ నగర్ కు చెందిన షేక్ షాకీర్,ఒక కార్పెంటర్ . ఈ వృత్తితో పాటు ప్రస్తుతం ఇతను స్థానిక రాయల్ నగర్ లో ఫర్నీచర్ షాప్ పెట్టుకొని సొంతంగా పని చేసుకుంటున్నాడు. వ్యాపారము సరిగా జరగలేదని అప్పులు ఎక్కువ అయ్యాయి. వీటిని తీర్చుకోవడానికి కె.పంపాచారితో కలిసి ఇద్దరు చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డారు. (3) శ్రీ సత్య సాయి జిల్లా నల్లమడ మండలం కేంద్రంకు చెందిన కంబం నాగార్జున చిన్న బతుకు తెరువు కోసం కుటుంబం సహా ఏడాదిన్నర కిందట అనంతపురం చేరాడు. డ్రైవరు గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు . నాలుగు నెలల కిందట కె.పంపాచారి నరేశ్ పరిచయం అయ్యాడు. ఇద్దరూ స్నేహితులుగా మారి ...ఇద్దరు కలిసి పేకాట , ఆన్లైన్ జూద ము ఆడేవారు . ఈ వ్యసనాలలో డబ్బులు పోగొట్టుకుని అప్పులపాలు అయ్యాడు . వీటిని తీర్చుకునే క్రమములో చైన్ స్నాచింగ్ ల బాట పట్టాడు..(4) అనంతపురం నగరంలోని ప్రియాంక నగర్ చెందిన షేక్ ఫజిల్ అహ్మద్ షేక్ ఫజిజ్ అహ్మద్, ఇతను ప్రైవేట్ డ్రైవర్ గా పనిచేసేవాడు. ఆన్లైన్ బెట్టింగ్లు, తదితర వ్యసనాలకు అలవాటు పడి అప్పులపాలయ్యాడు . అప్పు ఇచ్చిన వారినుండి చెల్లించమని వత్తిడి తీవ్రం కావడము ... తనకు పెళ్లి ఖరారు అయి, పెండ్లి ఖర్చులకు అవసరమైన డబ్బులు లేకపోవడము వలన ఎలాగైనా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. చైన్ స్నాచింగ్ల బాట పట్టాడు . ప్రస్తుతం అరెస్టయిన నలుగురిలో కె.పంపాచారి నరేశ్ ముఖ్యుడు. తనకున్న అప్పులను తీర్చుకోవాలని భావించి సులువుగా డబ్బు సంపాదించాలని ఆలోచించి చైన్ స్నాచింగులు చేయాలనుకున్నాడు. తనతో పాటు అప్పులతో సతమతం అవుతున్న తన స్నేహితులైన షేక్ షాకీర్, కంబం నాగార్జున, చిన్నలను కలుపుకున్నాడు. మొత్తం మూడు ముఠాలుగా ఏర్పాటు చేసుకున్నాడు. తనొక్కడే ఒక ముఠాగా...తను, షేక్ షాకీర్ రెండవ ముఠాగా... తను, కంబం నాగార్జున, చిన్న కలిసి మూడవ ముఠాగా ఏర్పడి చైన్ స్నాచింగులకు ఒడిగట్టాడు. ఒకరికి తెలియకుండా మరొకర్ని చేర్చుకుని మిగితా ఇద్దరితో కలిసి చైన్ స్నాచింగులు చేశాడు. షేక్ ఫజిల్ అహ్మద్ షేక్ ఫజిజ్ మాత్రం ఒక్కడే స్నాచింగులు చేశాడు. ఒంటరిగా వెళ్లే మహిళలే టార్గెట్ చేసినా చైన్ స్నాచింగ్ ముఠాలు... ఒంటరిగా వెళ్లే మహిళల్ని టార్గెట్ చేసి కె.పంపాచారి నరేశ్ ఒక్కడే చైన్ స్నాచింగులకు పాల్పడ్డాడు. టూవీలర్ పై ఇతనొక్కడే వెళ్లి శివారు కాలనీలు/ప్రాంతాలలో ఒంటరిగా వెళ్తున్న మహిళలు మెడలో ధరించిన బంగారు నగలును లాక్కొని అదే టూవీలర్ పై పరారు కావడం అలవాటుగా చేసుకున్నాడు. ఇలా... 2023 సంవత్సరం నుండీ కురుగుంట, మన్నీల, రాప్తాడు, కళ్యాణదుర్గం రోడ్డు, గణేష్ నగర్, లలితానగర్ , ఒకటో రోడ్డు, తదితర ప్రాంతాలలో ఇతనొక్కడే 10 చైన్ స్నాచింగులు చేశాడు. రెండవ ముఠాగా షేక్ షాకీర్ తో కలిసి బైకుపై వెళ్లి కళ్యాణదుర్గం రోడ్డు, ద్వారకా విల్లాస్ లలో 02 స్నాచింగులు... కంబం నాగార్జునతో కలిసి హెచ్చెల్సీ రోడ్డు, స్టాలిన్ నగర్, బి.కె.సముద్రం చెరువు, బి.కొత్తపల్లి గ్రామాలలో 04 స్నాచింగులు చేశారు. మొత్తం 16 కేసుల్లో కె.పంపాచారి నరేశ్ నిందితుడు కాగా... ఈ 16 కేసుల్లోనే 02 కేసుల్లో షేక్ షాకీర్ , 04 కేసుల్లో కంబం నాగార్జున నిందితుడిగా ఉన్నారు. ఈ ముగ్గురు కూడా 2023 నుండీ స్నాచింగు నేరాలకు పాల్పడ్డారు.. కాగా షేక్ ఫజిల్ అహ్మద్ షేక్ ఫజిజ్ అహ్మద్ మాత్రం ఒక్కడే స్నాచర్ అవతారమెత్తాడు. ఇతడిని ఎవరూ గుర్తు పట్టకుండా ఉండేవిధంగా తలకు ఎరుపు రంగు క్యాప్ ను పెట్టుకొని, ముఖానికి ఖర్చీఫ్ కట్టుకొని, తక్కువ జనసంచారము ఉన్న ప్రాంతాలలో స్కూటర్ల పైన వెళ్తున్న ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని, చైన్ స్నాచింగ్ నేరాలు చేయాలని పథకం వేసుకున్నాడు. ఇందులో భాగంగా (1) అనంతపురము మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదిలో గల శ్రీ శ్రీ నగర్ లో, బీలిది కెనాల్ పైన ఒంటరిగా ఒక స్కూటర్ లో వెళ్తున్న ఒక సచివాలయం మహిళా ఉద్యోగిని వెంబడించి, ఆమె మెడలో నుంచి బంగారు చైనును, (2) అనంతపురము నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదిలో గల ఏ ఎస్ ఆర్ నగర్ ఎర్రమట్టి రోడ్ లో స్కూటర్ లో వెళ్తున్న మహిళా మెడలో నుంచి ఒక చైనును, మరియు (3) రాప్తాడు పరిదిలో గల కార్బన్ సిటీ వద్ద హైవే రోడ్ పైన స్కూటర్ పై వెళ్తున్న ఒక మహిళా మెడలో నుంచి ఒక బంగారు చైనును లాక్కొన్న దొంగతనాలకు పాల్పడ్డాడు. ....ఎస్పీ ఆదేశాలపై స్పందించిన అధికారులు.... అనంతపురం నగరం, పరిసర ప్రాంతాలు/ కాలనీలలో జరుగుతున్న చైన్ స్నాచింగులకు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, అనంతపురము అర్బన్ డిఎస్పి శ్రీనివాస రావ్ పర్యవేక్షణలో సి.ఐ లు శేఖర్, సాయినాథ్, ఇస్మాయిల్, జయపాల్ రెడ్డి... ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, రాంబాబు మరియు హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు, కానిస్టేబుళ్లు శివయ్య, పాండవ, ప్రసాద్ లు బృందంగా ఏర్పడి ఇదే పనిలో నిమగ్నమయ్యారు. పక్కా రాబడిన సమాచారంతో ఈ పోలీసు బృందాలు వెళ్లి రాచానపల్లి రాయల్ నగర్, సుఖదేవనగర్ లలో ఈ ముగ్గురు చైన్ స్నాచర్ల ముఠాను వేర్వేరుగా అరెస్టు చేశారు. ప్రశంసలు కురిపించిన జిల్లా ఎస్పీ.....అనంతపురము జిల్లాలో మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో ధరించిన బంగారు చైన్ లను దొంగలిస్తున్న చైన్ స్నాచర్ల ముఠాలను పట్టుకున్న అనంతపురము రూరల్ సి.ఐ ఎన్.శేఖర్, అనంతపురము నాలుగో టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయినాథ్, సిసిఎస్ సి.ఐ లు ఇస్మాయిల్, జయపాల్ రెడ్డి, అనంతపురము స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రాజశేఖర్ రెడ్డి, వారి బృందం, అనంతపురము రూరల్ శ్రీ. కె.రాంబాబు,వారి సిబ్బంది, తదితరుల బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలు అందజేశారు.

# ఆ పిల్లల విషయంలో ఆర్డీటీ సేవలు వెలకట్టలేనివి

- బుద్ధి మాంద్యం పిల్లలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆత్మీయ పలకరింపు - కదిరి ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించిన పరిటాల సునీత - పిల్లల విషయంలో సిబ్బంది చొరవపై ప్రసంశలు





చిన్నారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త బ్యూరో**

బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతానికి గురైన పిల్లల విషయంలో ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తిరుపతి నుంచి తిరుగు ప్రయాణంలో భాగంగా ఆమె కదిరి సమీపంలోని ఆర్డీటీ ప్రాంతీయ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడున్న బుద్ధి మాంద్యం, మెదడు పక్షవాతాని గురై న పిల్లల సంరక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి. సిబ్బంది ఎంత మంది ఉన్నారు. వారికి ఎలాంటి సేవలందుతున్నాయి. వంటి అంశాలను స్వయ ంగా పరిశీ లించారు. అలాగే అక్కడి పిల్లలతో మమేకమవుతూ చాలా సేపు ఆ కేంద్ర ంలో గడిపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడు తూ.. మనకు శరీరంలో ఏ అవయం లేకపోయినా జీవించవచ్చు కానీ.. మెదడు పని చేయ కపోతే కచ్చితంగా మరొకరి సహాయం అవసరముంటుందన్నారు. కనీసం వారి పను లు వారు కూడా చేసుకోలేని పరిస్థితి ఉంటుందన్నారు. బుద్ధిమా ంద్యం పిల్లలైతే కనీసం స్వియ కార్యక్రమా లు చేసుకోగలుగుతారు కానీ.. మెదడు పక్షవాతానికి గురైన వారికి కచ్చితంగా ఇంకొకరి సాయం కావాల న్నారు. ఇలాంటి ఎంతో మంది పిల్లల్ని ఆర్డీటీ చేరదీసి.. వారి సంరక్షణ చూసు కోవడం ఎంతో గొప్ప విషయ మన్నారు. ఆర్డీటీ సంస్థకు ఏమిచ్చినా ఈ రుణం మాత్రం తీర్చుకో లేమ న్నారు. ఇక్కడి సిబ్బంది కూడా పిల్లల విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ, ఓపికను అభినందించాల్సి ందేనని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# కేసుల ఛేదింపులో శ్రీసత్యసాయి జిల్లాకు రెండవ స్థానం

- ఎబిసిడి అవార్డు అందుకున్న ఎస్పి వి.రత్న - ప్రతిభ కనబరచి ఎస్పీ, పోలీస్ బృందాన్ని అభినందించిన డిజిపి



డిజిపిచేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా ఎస్పి, పోలీస్ బృందం

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నేర పరిశోధనలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎబిసిడి (అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైం డిటెక్షన్) అవార్డులలో శ్రీసత్యసాయి జిల్లా రెండవ స్థానం దక్కించుకుంది. ఈ మేరకు బుధవారం విజయవాడలోని డిజిపి కార్యాల యంలో రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్త చేతుల మీదుగా జిల్లా ఎస్పి వి.రత్న ఈ అవార్డును అందకున్నారు. ఈ సందర్భంగా డిజిపి జిల్లా ఎస్పి వి.రత్నను అలాగే కేసులు ఛేధించిన పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పరిధిలో మడకశిర తాలూక గుడిబండ మండలం దిన్నే హట్టి గ్రామంలో 1998 అక్టోబర్ 2న సంచలనం సృష్టించిన తిప్పాస్వామి తన భార్యపై అనుమానంతో ఆరు నెలల బాబును గొంతు నులిమి హత్యచేసిన కేసులో 26 సంవత్స రాలు తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని పట్టుకున్నారు. ఈ కేసులో సాంకేతిక పరిజ్ఞానంతో 2024లో నవంబర్ నెలల ఎస్పి పల్లె నిద్రలో భాగంగా ప్రజలతో మాట్లాడుతూ, 26 సంవత్సరా క్రితం బాలుడి హత్యకేసు గురించి ప్రజలతో విచారించి కొంత సమాచారం రాబట్టడంతో పాటు ఒక పెళ్ళి పత్రిక ఆధారంగా బాలుడి తండ్రి తిప్పేస్వామిని అరెస్ట చేసినట్లు తెలియజేశారు. ఈ కేసు దర్యాప్తులో నైపుణ్యాన్ని, సాహసాన్ని చూపింన ఎస్పి బృందాన్ని , పెనుకొండ సబ్ డివిజన్, మడకశిర సర్కిల్ పోలీసుల కృషిని డిజిపి ప్రశంసిస్తూ రూ.60వేల నగదు అవార్డుతో పాటు రెండవ బహుమతిని జిల్లా ఎస్పికి ప్రదానం చేశారు. ఈ అవార్డు ప్రదానంలో సిఐడి అడిషనల్ డిజిపి రవిశంకర్, లాంఅండ్ ఆర్డర్ ఐజి మధుసూధన్ రెడ్డి, డిఎస్పి వెంకటేశ్వర్లు, మడకశిర రూరల్ సిఐ రాజ్‌కుమార్, ఎస్ఐ మునిప్రతాప్, సిబ్బంది ప్రదీప్‌కుమార్, శ్రీరాములు, మల్లికార్జున, మహమ్మద్ రఫి, పాతన్న, మంజునాథ్, నరేష్, చంద్రశేఖర్ రెడ్డి, హెచ్.కుమార్‌లు పాల్గొని ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

02ATP27_02ATP27.qxd 16-04-2025 PM 10:29 Page 1



## అదిగో చిరుత! ... పరుగులు తీసిన రైతులు

- కంబదూరు దుర్గం కొండ క్వారీ వద్ద కలకలం రేపుతున్న చిరుత సంచారం
- కర్ణాటక అటవీ ప్రాంతం నుండి కంబదూరులోకి రాకపోకలు సాగిస్తున్న చిరుతలు

**కంబదూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**


చిరుత సంచరిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని దుర్గం కొండ క్వారీ వద్ద బుధవారం చిరు త సంచారం కలకలం రేపింది. చిరుత సంచరిస్తున్న దృశ్యాలను చూసిన చుట్టుప్రక్కల రైతులు భయాందోళనల తో పరుగులు తీశారు. సమీపంలోని పొలంవద్ద మేతమేస్తున్నమేకపై చిరుత దాడి చేసి ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు. రైతులు మాట్లాడుతూ పొలాల్లోకి వెళ్లాలంటేనే భయపడాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పటికే చిరుత దాడుల వల్ల చాలా పశువులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. గత కొద్దిరోజుల క్రితం కూడా కంబదూరులోని పోలీస్ స్టేషన్ ఆర్డీటీ కాలనీ వద్ద , భీమల కుంట రోడ్డు సమీపంలోనీ రైతుల పొలాల్లో చిరుతల సంచారం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు తమపై చిరుతలు వచ్చి దాడి చేస్తాయో అని రైతన్నలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. కర్ణాటక సరిహద్దు అటవీ ప్రాంత సమీపాన ఉండడంతో చిరుతలు రాకపోకలు కొనసాగిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్సు బైక్ ఢీ.. తృటిలో తప్పిన ప్రమాదం

**బ్రహ్మసముద్రం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ముప్పల కుంట సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆర్టీసీబస్సు ఓ బైకు ఢీకొన్నసంఘటన చోటుచేసుకుంది. బైక్ బస్ చక్రం కింద పడి నుజ్జయింది. ముప్పలకుంట గ్రామానికి చెందిన యువకుడు హర్షవర్ధన్‌కు చిన్నపాటి గాయాల తోతృటిలో ప్రమాదం నుంచి తప్పించుకోగలిగాడు .హర్ష వర్ధన్ చికిత్స కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు.


బస్సు కింద పడ్డ ద్విచక్ర వాహనం దృశ్యం

## ఉపాధిహామీ సిబ్బందికి అవగాహన కల్పించిన ఎంపిడిఓ

**బ్రహ్మ సముద్రం,ఏప్రిల్ 16 ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీవో

మండల కేంద్రం నందు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడి ఓ నంద కిషోర్ ఆధ్వర్యం లో ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించ జరిగింది. ఈసందర్భంగా సిబ్బందికి సూచిస్తూ గ్రామాల యందు ప్రజలు వలసలు పోకుండా పనులు కల్పించాలని. అదేవిధంగా వేసవిసీ జన్ కావున వీలైనంత మంది కూలీలతో పనులు చేపట్టి క్రొత్త పనులకు ప్రతి పాదాలు సిద్ధం చేయాలనిం గ్రామాల యందు సూప్ పిట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నంద కిషోర్, ఈసి జయ ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నగదు బంగారం చోరీ

**పరిగి ఏప్రిల్ 16 ప్రభాతవార్త**


చోరీ జరిగిన ఇల్లు ఇదే

పరిగి మండలం కోడిగెనహళ్లి గ్రామంలోని విద్యానగర్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఇంటి యజమాని శంకరప్ప కుటుంబ సభ్యులతో కలిసి కుక్కే సుబ్రమణ్య స్వామి దేవస్థానానికి వెళ్లాడు దీంతో ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న దండగలు ఇంటికి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 35 తులాల బంగారం 40,000 నగదు దోచుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు తెలిపారు. నగలను తన కుమార్తె వివాహానికి తయారు చేయించినట్లు బాధితుడు శంకరప్ప తెలిపాడు చోరీ జరిగిన సమయంలో ఇంటి సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా ముగ్గురు వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు సిసి కెమెరాలు తెలిసిందని అన్నారు. ఘటనపై పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హిందూపురానికి నిధులు తీసుకువస్తా

**16వ ఆర్థిక సంఘం సభ్యునిగా డి.ఇ రమేష్ కుమార్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో 16 ఆర్థిక సంఘం నుంచి హిందూపురం మున్సిపాలిటీకి అధిక శాతం నిధులు తీసుకువస్తానని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్ అన్నారు. 16వ ఆర్థిక సంఘం సభ్యునిగా డి.ఇ రమేష్ కుమార్ ను నియమించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రమేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ 16వ ఆర్థిక సంఘం కేంద్రం ప్రతినిధులు నేడు తిరుపతిలో సదస్సు నిర్వహిస్తున్నారు ఈ సదస్సుకు తాను కూడా హాజరవుతున్నానని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభివృద్ధికి, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం మున్సిపాలిటీకి సంబంధించి అభివృద్ధి గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. మున్సిపాలిటీలకు ఆర్థిక సంఘం నిధులే ప్రాణవాయువు అని గతంలో అనేక ఆర్థిక సంఘాల నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడం జరిగిందని. 16 ఆర్థిక సంఘంలో సత్యసాయి జిల్లా నుంచి హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా ఉన్న నన్ను ఎంపిక చేయడం జరిగిందని. రాయలసీమలో ముగ్గురికి ఇందులో అవకాశం దక్కిందని తెలిపారు. మున్సిపాలిటీలో చెట్లు పెంచేందుకు ప్రాధాన్యత ఇస్తూ అదే విధంగా మున్సిపాలిటీకి సంబంధించిన ఆస్తుల పరిరక్షణకు ఈ నిధులతో భద్రతా చర్యలు చేపట్టేందుకు సదస్సులో చర్చించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడి హిందూపురం మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సదస్సు రాష్ట్రానికి లాభదాయకంగా ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు దుర్గా నవీన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మాజీ వైస్ ఎంపీపీ మృతి

**కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించిన మంత్రి సవితమ్మ**

**పరిగి ఏప్రిల్ 16 ప్రభాతవార్త**


చౌడప్ప ఫైల్ ఫోటో

పరిగి మండలం మాజీ వైస్ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డే చౌడప్ప 60 బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ చౌడప్ప కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి పార్టీ అండగా ఉంటుంది ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. చౌడప్ప భౌతికాయాన్ని మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు సందర్శించి నివాళుల ర్పించారు. అదేవిధంగా మండలానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. చౌడప్ప మృతి పార్టీకి తీరనిలోటని మంత్రి సవితమ్మ అన్నారు.

## బడి పిల్లల ఆరోగ్యంపై సదస్సు


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేశవులు

**హిందూపురం ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

స్థానిక ఐఎంఏ హాల్ నందు హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ శాంతి ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ టీచర్లకు అఖిల భారత చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య వారి " సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య" బడిపిల్లల ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. ఇది శ్రీసత్యసాయి జిల్లా చిన్న పిల్లల వైద్యులసమాఖ్య వారి 24 వ కార్యక్రమమని నిర్వాహకులు చెప్పారు. తనతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సీనియర్ చిన్నపిల్లల వైద్యులు డా. రామచంద్ర రావు కార్యక్రమానికి విచ్చేసిన అంగన్ వాడి టీచర్స్ అందరికి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ విశ్రాంత హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య అధ్యక్షులు డా. కేశవులు కృతజ్ఞతలు తెలిపారు. బడి పిల్లలకు సంబంధించి తీసుకోవాల్సి న పలుజాగ్రత్తలపై డాక్టర్లు అవగాహన కల్పించారు.

## కర్ణాటక బ్యాంక్ మేనేజర్‌గా భువన చంద్ర

**అగళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి కర్ణాటక బ్యాంకుకు నూతన మేనేజర్‌గా భువన చంద్రను వేసినట్లు తెలిసింది. అగళిలో పని చేస్తున్న శ్రీహరికిషోర్‌ను హైదరాబాద్‌కు బదిలీ చేయగా ఇక్కడ ఖాళీగా ఉండే ప్లేస్‌కు అనంతపురం నుంచి భువన చంద్రను వేసినట్లు తెలిసింది.

# సమస్యల వలయంలో సర్వసభ్య సమావేశం

**మూడు సంవత్సరాలుగా కేవలం సంతకాలకే పరిమితమవుతున్న ఎంపీటీసీలు**

**శెట్టూరు. ఏప్రిల్. 16. ప్రభాతవార్త**


పలు సమస్యలపై అధికారులను నిలదీస్తున్న ఎంపిటిసి లింగప్ప

సమావేశానికి దుమ్మా కొట్టిన పశువుల ఆసుపత్రి సిబ్బంది. అంబేద్కర్ జయంతిని నిర్వహించను అది నా ఇష్టం మీరెవరు నన్ను అడగనికి. వెలుగుసంఘాల ఏపిఎం. పలువురు అధికారులు సమావేశానికి దుమ్మా. గ్రామీణసమస్యలపై మండలస్థాయి అధికారులు దృష్టిపెట్టాలని ఎంపీపీ శ్రీమతి లక్ష్మీదేవి పేర్కొన్నారు బుధవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు జెడ్పిటిసి మంజునాథ్ ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి వైస్ ఎంపీపీ చెవుల క్రిష్టప్ప ఈ సమావేశంలో హాజరయ్యారు ఈసందర్భంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యులందరికీ ఎంపీపీ నిధులు మంజూరుచేయాలని సభదృష్టికి తీసుకొచ్చారువివిధ గ్రామాల్లో విద్యుత్,త్రాగునీరు, ఉన్న రహదారుల పునర్నిర్మాణాలు తదితర అంశాలపై ఆయాగ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సంబంధిత అధికారులపై ప్రశ్నించారు ములకలేడు గ్రామంలో స్థానిక ఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థలో ఉన్నదని దీనిపైన అధికారుల దృష్టిపెట్టాలని ఆయన కోరారు ఇకనైనా శిథిలావస్థలో ఉన్న ఆరోగ్యఉపకేంద్ర భవనస్థానంలో నూతన భవనాన్ని మంజూరుచేయాలని సర్వసభ్య సమావేశంలో వ్రాతపూర్వకంగా విన్నవించారు మండల వ్యాప్తంగా శ్రీరామిరెడ్డి త్రాగునీరుకుడా ప్రజలకు అందకపోవడం చాలా బాధాకరం అని ములకలేడు ఎంపీటీసీ లింగప్ప ఆవేదనవ్యక్తంచేశారు అందుకు స్పందించిన సంబంధిత అధికారులు త్వరలో త్రాగునీటి కొరత తీరుస్తామన్నారు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నానని విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగల డ్యామేజ్‌తో విద్యుత్ సరఫరా విధానంలోకూడా రైతులకు, గ్రామంలో సమయపాలన పాటించడం లేదని అనేక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు శిథిల వ్యవస్థకు చేరుకున్నప్పటికీ విద్యుత్ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన విన్నవించుకున్న ఫలితం లేకపోవడంతో గౌరవ సభ్యులు అధికారపై మండిపడ్డారు, మండల వ్యాప్తంగా ఉపాధి కూలీల దాదాపుగా మూడు కోట్లు రూపాయలు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తున్నందుకు ఉపాధి కూలీలు ఉపాధి పనులపై దృష్టి పెట్టడం లేదని కూలీల సంఖ్య కూడా తీవ్రంగా తగ్గి ముఖం పట్టిందని గౌరవ సభ్యులు సభా దృష్టికి తీసుకువెళ్లారు మండల వ్యాప్తంగా బొగ్గుల బట్టి నిర్వాహకులు తీరుపై ప్రజా ప్రతినిధులు సంబంధించిన అటవీ శాఖ అధికారిని నిలదీశారు బొగ్గులు బట్టి లైసెన్స్ రద్దు చేయాలని అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. సర్వసభ సమావేశానికి. పశువుల డాక్టర్. ఐసిడిఎస్. అగ్రికల్చర్ హాజరు కాలేదు ఎవరికి సమస్య తెలియక సభ్యులు వెనుతిరిగారు. అంబేద్కర్ జయంతిపై రసాబాసగా మారిన సమావేశం వెలుగు ఏపీఎం గంగన్న సమావేశంలో మాట్లాడడానికి రాగా సర్పంచు కుమార్ ఎంపీటీసీలు లింగప్ప,అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని వెలుగు కార్యాలయంలో నిర్వహించకపోవడంపై నిలదీశారు. మండల కేంద్రంలో అన్ని కార్యాలయాలలో అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తే వెలుగు కార్యాలయ తాళాలు కూడా ఎందుకు తెరవలేదని, గతంలో కూడా రిపబ్లిక్ డేనూ నిర్వహించకపోవడంపై సభ్యులు ఘాటుగా నిలదీశారు అందుకు స్పందించిన ఏపీఎం అంబేద్కర్ జయంతిని నిర్వహించాల్సి న అవసరం నాకు లేదని మాట్లాడటంతో సమావేశంలోని సభ్యులందరూ లేచి అంబేద్కర్ను ఎందుకు అవమానంగా మాట్లాడుతున్నావని ముక్తకంఠంతో నిలదీశారు దీంతో సభలో కాస్త గందరగోళం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేంద్ర ప్రసాద్, ఏపీవో నీరజ, డాక్టర్ తరుణ్ సాయి, హౌసింగ్ ఏ ఈ ప్రసాద్, ఎంఈఓ వాణిదేవి, షబ్బీర్ అలీ, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ లబ్దిదారులకు రేషన్ కొరత

**పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**


విలేఖర్లతో మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు మల్లికార్జున

డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ప్రతి ఒక్క గ్రామంలోనూ రేషన్ బియ్యం దాదాపుగా 40% బియ్యం తక్కువ రావడం సోచనీయమని, రేషన్ బియ్యం అందించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ బయోమెట్రిక్ వేయని వారికి రేషన్ బియ్యం కట్ చేయడం జరుగుతోందని, రేషన్ కార్డులు ఎవరైతే బయోమెట్రిక్ వేయలేదో వారికి వచ్చే నెల వేస్తామని చెబుతున్నారన్నారు. అయినా కూడా కొరత ఏర్పడుతోందని, రేషన్ దుకాణాలలో డబ్బాలను కూడా పెట్టి తూకాలు వేస్తున్నారన్నారు. ఒక్కో గ్రామంలో 1000 నుండి 1500రేషన్ కార్డులు ఉన్నాయని, ఒక్కో రేషన్ కార్డుకు ఒక కేజీ బియ్యం అంటే కూడా 1500కేజీలు మిగులుబాటు ఉంటుందని, అయినా ఈ నెల 40%రేషన్ లబ్దిదాఉలకు రేషన్ అందించలేకపోతోందన్నారు. రేషన్ వేసేటప్పుడు ఆ డబ్బాలను కూడా సమానంగా రేషన్ వేస్తున్నారని, అది ఏమిటని ప్రశ్నించిన ప్రజలను భయపెడుతూ మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి మేము డబ్బాలు పెట్టి బియ్యం వేస్తామని చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఎండియూ వాహనాల ద్వారా ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తుండగా అప్పుడు ఒక్కకేజీ కూడా తగ్గకుండా రేషన్ అందించారు కానీ ఈ కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎండియూ వాహనం నిలిపివేసిన రేషన్ డీలర్లకు రేషన్ పంపిణీ చేసి పని అప్పగించారన్నారు. అందులో మోసాలు జరుగుతూ రేషన్ బియ్యం వేసేటప్పుడు డబ్బాలను కూడా తూకానికి సమానంగా వేసి ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులకు విన్నివించినా కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రేషన్ లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు.

## కాదలూరులో 7వ పౌష్టికాహార పక్షోత్సవం

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**


పౌష్టికాహార పక్షోత్సవం నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు.

మండల పరిధి లోని కాదలూరు గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం లో బుధవారం 7వ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా కాదలూరులో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ బి.నాగరత్నమ్మ హాజరైయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1000రోజుల సంరక్షణ గురించి వివరించారు. మొదటి 1000రోజుల గర్భస్థ దశ నుండి 2సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించాలన్నారు. లబ్దిదారులకు స్వయంగా తమంతట తామే కమ్యూనిటిఆధారిత నిర్వహణ కార్యక్రమం(సిఎంఏఎం)అమలు చేయడం ద్వారా పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయాలని ఈ విషయాలపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎఎన్ఎం అరుంధతి, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జి.ప ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్కౌట్ యునిఫారం వితరణ...


విద్యార్థులకు యునిఫారం అందజేసిన దృశ్యం.

**కళ్యాణదుర్గంటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కుందుర్పి మండలంలోని ఎనుములదొడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కళ్యాణదుర్గం యూనియన్ బ్యాంకు ఉద్యోగి జి.లోకేష్ 20మంది విద్యార్థులకు యూనిఫారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనరసప్ప అనంతపురం జిల్లా స్కౌట్ కార్యదర్శి బి.బొమ్మయ్య, గ్రామ సర్పంచ్ తనయుడు విజయ్, పాఠశాల స్కౌట్ మష్టర్ సాకే లక్ష్మన్న, లక్ష్మంపల్లి స్కౌట్ మాస్టర్ వీరభద్ర, శెట్టూరు మండల ఉపాధ్యాయుడు మంజునాథ యాదవ్ మరియు గైడ్ కెప్టెన్ పి.మాలతి, పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, లోకేష్ మిత్రులు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెదేపా విస్తృతస్థాయి సమావేశం.

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



మార్కెట్ యార్డు ఛైర్మెన్ హనుమంతరెడ్డి ఫైల్‌ఫోటో

నేడు మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అబిమానులకు గురువారం ఉదయం 10గంటలకు మండలంలోని సోమలాపురం, చెర్లోపల్లి గ్రామాల నడుమ ఉన్న ఆంజినేయస్వామి దేవస్థాన ఆవరణంలో మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్‌యార్డు ఛైర్మెన్ గొడిశెలపల్లి హనుమంతరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి గ్రామ స్థాయి, వివిధ అనుబంధ స్థాయి కమిటిలను ఎన్నుకోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హాజరువుతున్నట్లు ఆయన తెలిపారు. కావున మండల వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మాలాదారులకు ఇరుముడి

**కనేకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

కనేకల్ మండల కేంద్రం చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం కేరళ శ్రీ అయ్యప్ప స్వామి విషు పూజ స్వామి దర్శనార్థం కనేకల్ దేవాలయంలో గురుస్వాములు తిమ్మప్ప నాగప్ప ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలుదేరారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే వివిధ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గురు స్వామి తిమ్మప్ప మాట్లాడుతూ విష్ యు పూజ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం ఇరుముడి కార్యక్రమం కట్టుకొని మాల ధరించిన స్వాములు శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలుదేరారు అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నుండి జనవరి వరకు మాలధారణ వేసి శబరిమల కి పోయేవారు ఏడాది విషు పూజ కోసం మాలలు వేశారు అన్నారు ఇరుముడి కార్యక్రమం అయిన తర్వాత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఇరుముడి నెత్తిపై పెట్టుకుని శరణు ఘోష చెప్పుకుంటూ శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించి అనంతరం టెంపో బస్సులో శబరిమలకు బయలుదేరారు.

# తగ్గేదే లేద్.. వచ్చేది లేద్

**2 వ రోజూ ఒకే ఒక్కడు**

**తెగని 15 వ ఆర్థిక సంఘం నిధుల విషయం**

**ఎంపీటీలకు పనులు,నిధులు ఇవ్వలేదని ముకుమ్మడిగా గైర్హాజరు**

**ఎంపీటీసీలకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన**

**రెండవసారి మండల సర్వసభ్య సమావేశం వాయిదా**


మండల మీట్ నిర్వాహన దృశ్యం.

**గోరంట్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిడిఓ నరేంద్ర కుమార్ అధ్యక్షతన రెండవ సారి బుధవారంమధ్యాహ్నం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక మళ్లీ వాయిదా పడింది, మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ సమావేశంలో ఒకే ఒక్క ఎంపీటీసీ సభ్యుడు బూదిలి ఎంపీటీసీ మంజునాథ్ గౌడ్ మాత్రమేహాజరయ్యారు, దీంతో సమావేశంను వాయిదావేశారు, అయితే బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించి, నిర్వహించగా మళ్లీ ఒకే ఒక్క ఎంపీటీసీ సభ్యుడు మాత్రమే హాజరు కావడంతో మండల పరిషత్ కార్యాలయ అధికారులు వాయిదా వేశారు, అయితే గోరంట్ల మండలానికి 15వ ఆర్థిక సంఘం నిధులు 85 లక్షలు ప్రభుత్వం ద్వారా విడుదల అయ్యాయని అయితే ఎంపీడీవో ఏకపక్షంగా నిధుల విడుదలలో పనులు కేటాయించడంలో ఎంపీటీసీలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని, ఎంపీటీసీలకుపట్టించుకోవడం లేదని వాపోతున్నారు, కనీసం ఎంపీటీసీల పరిధిలో అత్యవసరమైన పనులు కూడా చేయడానికి అవకాశం లేక పోయిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదని అందుకే మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కావడం జరిగిందన్నారు, కనీసం మండల పరిషత్ అధికారి ఎంపిటిసి లను గెలిపించి నిధుల కేటాయింపులు కూడా కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు, అయితే రెండవ సారి నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశానికి కొంతమంది అధికారులు మాత్రమే హాజరయ్యారు మిగిలిన శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

## సాదాసీదాగా మండల సర్వసభ సమావేశం

**కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామచంద్ర

కళ్యాణదుర్గం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మారతమ్మ అధ్యక్షతన ఎంపీడీవో రామచంద్ర వైస్ఎంపీపీ కాంతమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ గతంలో పనిచేసిన చేయవలసిన పనులను అభివృద్ధిపై చర్చించారు. సభ సాఫీగా సమావేశం సాగింది. ప్రతి గ్రామంలోనూ పారిశుద్ధం త్రాగునీరు సమస్యలు రోడ్లు తదితర సమస్యలపైన ఆయా శాఖల అధికారులు తమ తమ మండల అభివృద్ధి ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు

## అప్పులబాదతో ధర్మవరంలో యువకుడి ఆత్మహత్య...!

**ధర్మవరం, ఏప్రిల్ 16(ప్రభాతవార్త)**


దూదేకులబాష (ఫైల్ ఫోటో)

పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన ఆటో డ్రైవర్ దూదేకుల బాష(20) అప్పులబాదతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు... కేతిరెడ్డి కాలనీకిచెందిన దూదేకుల బాష ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. చెడుఅటవాట్లకు, కుటుంబపోషణకు తెలిసిన వారందరి దగ్గరనుంచి రూ.5లక్షలదాకా అప్పులు చేశాడు. చివరికి అప్పులు తీర్చేమార్గం లేక మంగళవారం అర్ధరాత్రి జీవితంపై విరకి చెంది ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం గమనించిన కుటుంబసభ్యులు బాష మృతదేహాన్నికిందకు దించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మృతుని భార్య మసూద్ బీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్టు సీఐ తెలిపారు.

## శ్రీగౌతమేశ్వరాలయంలో పురాతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు

**గుత్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

గుత్తిఆర్ఎస్‌లోని పురాతన శ్రీగౌతమేశ్వరాలంలో బుధవారం వేదపండితుల శ్రీఆంజనేయస్వామి, నవగ్రహవిగ్రహాల ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట, విగ్రహాల సంప్రోక్షణ, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, కుష్మాండ బలి, పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఎన్నో ఏళ్ళుగా వున్న విగ్రహాలను ఈ నెల 2వతేదీన కదిలించడం జరిగింది. దీంతో గత మూడు రోజులుగా హోమలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పురాతన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాణప్రతిష్ఠ చేసి పునర్జీవం చేశారు. కొత్తగా నవగ్రహ మంటపం, శ్రీఆంజనేయస్వామి ఆలయాల మరమ్మత్తులు చేపట్టి రంగులు వేయించారు. ఆలయాలకు కలశాలను కొత్తగా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రైల్వే ఉద్యోగులు, గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వీరేశలింగంపంతులు జయంతి వేడుకలు

**గుత్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో బుధవారం కందుకూరి వీరేశలింగంపంతులు 177వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రముఖ సంఘసంస్కర్త, అభ్యుదయవాదిగా ఆయనను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు స్వర్ణాంబ, కార్యదర్శి కుల్లాయిబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, దేవదాస్, చెన్నారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ పైన చేసిన అనుచిత వ్యాక్యాలను ఖండిస్తున్నాం

## - అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం
## - ఏపీజీఈఏ అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుండి తొలగించబడిన డి.శ్రీకాంతాజు, జి.ఆస్కారరావులు, అనంతపురం జిల్లా నాయకులు రమణకుమార్‌లు సమావేశం ఏర్పాటు చేసి కె.ఆర్. సూర్యనారాయణపై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై చేసిన వ్యాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాము అని ఏపీజీఈఏ అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ తెలిపారు. బుధవారం నగరంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్ష నర్ల సమస్యలపై పోరాటం చేస్తూ జీతాల చెల్లింపులు చట్టబద్ధం చేయాలని, పి.ఆర్.సి. బకాయిలు చెల్లించాలని, ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని గత ప్రభుత్వంలో గవర్నరు గని కలిసి పోరాటం చేసిన నాయకుడు కామ్రేడ్ కె.ఆర్.సూర్యనారాయణ అని అన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం అనేక వేధింపులకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయించినా పూర్తి క్లీన్ చిట్‌తో బయటపడ్డ నాయకుడు కామ్రేడ్ కె.ఆర్. సూర్యనారాయణ అని అన్నారు. ఆయన జిల్లాలు తిరుగుతూ ఎన్ని కల సమయంలో కూడా సమావేశాలు ఏర్పాటుచేసి ఉద్యోగుల సమస్యలను ప్రజల ముందు, పార్టీల ముందు ఉంచారని, ఆయన కేసులపై ఎటువంటి సాక్షాధారాలు లేనందున పోలీసులు ఎఫ్.ఐ.ఆర్. నుండి ఆయన పేరును తొలగించడం జరిగిందన్నారు. ఆయన కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటు సంఘ అధ్యక్షునిగా 38 సంవత్సరాలుగా కొనసాగుతూ ఉద్యోగస్తుల సమస్యలపై పోరాటం చేస్తున్నారన్నారు. ఆయనపై మాట్లాడడానికి డి.శ్రీకాంత్ రాజ్, జి.ఆస్కార రావుల స్థాయి, అర్హత సరిపోవని తెలియచేస్తున్నామన్నారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంలో అక్రమాలకు పాల్పడి, సంఘం పేరు, లోగో, లెటర్ హెడ్ దుర్వి నియోగపరుస్తూ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ ఉన్నతాధి కారులను, ఉద్యోగులను మోసం చేస్తునందుకు సంఘం నుండి తొలగించ బడిన డి.శ్రీకాంత్ రాజు, జి.ఆస్కారరావులపై విజయవాడ లోని భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 14/2025 దాఖలా ఒక క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసును కొట్టివేయ దానికి హైకోర్టును ఆశ్రయి ంచినప్ప టికినీ వారికి ఎటువంటి ఉపశమనం లభించలేదన్నారు. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఎన్నికల ద్వారా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులుగా, కార్యద ర్శులుగా, కార్యవర్గంగా ఎవరు ప్రకటిం చుకున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడునన్నారు. తమ నాయకుడి పై అనుచిత వాక్యాలు చేసిన డి.శ్రీకా ంత్రరాజు, జి.ఆస్కా రరావు, జిల్లా కార్యదర్శిగా పేర్కొనబడ్డ రమణకుమార్ పై పోలీస్ కంప్లైంట్ చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా శాఖ పక్షాన తెలియచే స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా సహాధ్యక్షులు వేణుగో పాల్, మహిళా అధ్యక్షురాలు సాంబశివమ్మ, నగర అధ్యక్షులు షేక్ రఫీ, వినోద్, తిమ్మరాజు, ఉపాధ్యక్షులు నాగేశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు నాగరాజు, ఈశ్వరయ్య, శింగనమల అధ్యక్షులు శ్రీరాములు, గ్రామ సచివాలయం ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీజీఈఏ అనంతపురం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానికి రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

## - జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హనుమంతునాయుడు, కుల్లాయిస్వామి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కడపలో ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయా లని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హను మంతు రాయుడు కోరారు. మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవ నంలో పత్రికా విలేకరులతో కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు హామీలు ఇచ్చి ఎనిమిది నెలల గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు. జీవో నెంబర్ 77 పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ప్రతి విద్యార్థికి తల్లికి వందనం హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ రూప కల్పన చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్, వెంకట్ నాయక్, చందు, మంజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ ఎం మోహన్ రెడ్డి వ్యూహం ఫలించేనా...

## మాజీ ఎమ్మెల్యే కాపుతో ఎల్ఎం మోహన్ రెడ్డి భేటీ.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డినిసొంతగూటికి తీసుకురావాలనే కళ్యాణ్ దుర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఎల్ ఎం మోహన్ రెడ్డి వ్యూహం ఫలించేనా. కాపుతో యల్ ఎం మోహనరెడ్డి బేటీ కల్యాణదుర్గం నియోజక వర్గం బ్రంహసముద్రం మండ లం లోని పిల్లల పల్లిలో ఒక ప్రయివేటు కార్యక్రమములో పాల్గొన్నారు వీరు ఇద్దరు సమీప బంధువులు కూడ మామ మామ అని ఆప్యాయం గామాట్లాడుకుంటూ ఏమి మామ మళ్ళీ వచ్చేయి వైస్సార్ సీపీలోకి అని మం తనాలు జరుపుకున్నట్లు సమాచారం,మీ నాయకత్వ వారు గుర్తించలేదు యందుకు అక్కడ సొంత గూటికి రండి మీకు ఇక్కడ చాలా గుర్తింపుతోపాటు విలువ ఉండేది బీజేపీమీసీనియరేటిని మీనాయ కత్వాన్ని వారు గుర్తింపు ఇచ్చేటుగా లేరు అని దాదాపు 30నిముషాలు చేర్చించుకు న్నారు. ఈ సందర్భంగా ఎల్ ఎం మోహన్ రెడ్డి వైయస్సార్ సీపి అధినేత వైయస్ జగ న్మోహన్ రెడ్డి మీకు రాయదుర్గం ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రభుత్వ విప్ పదవి ఇచ్చి ఎంతో గౌరవం ఇచ్చారని అలాంటి పార్టీని వీడి బిజెపిలో చేరారు అక్కడ మీకు ఎలాంటి గుర్తింపు లేదని కాబట్టి సొంత గూటి అయిన వైఎస్సార్ సీపీలోకి రండి మామ మీకు గతంలో పార్టీలో ఏ విధంగా గుర్తింపు ఉండేదో అదే గుర్తింపు మళ్లీ మీకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తారు, కావున సొంతగూటికి రండి మామ అని మంతనాలు చేసినట్లు సమాచారం.


కాపుతో బేటి అయినా యల్ ఎం మోహన్ రెడ్డి.

# ఉద్యోగులు ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు, 12వ పిఆర్సి సాధనకు కృషి చేయండి

## - ఏపిజెఏసి చైర్మన్‌కు ఏపిటిఎఫ్ 1938 నేతల వినతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

గత ప్రభుత్వ కాలం నుండి బకాయి ఉన్న ఉద్యోగుల ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలు సాధనకు కృషి చేయవలెనని, 12వ పిఆర్సి నియామకం,ఐ.ఆర్. సాధనకు కృషి చేయాలని, సిపిఎస్ ఉద్యోగులపై పెట్టిన కేసులు కొట్టి వేయించుటకు కృషి చేయవలెనని ఈరోజు అనంతపురం జిల్లాకు చేసిన ఏపీ జేఏసీ చైర్మన్ శివారెడ్డి ,ఏపీ ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ లను కలిసి ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకుల వెంకట రెడ్డి,రవీంద్ర, అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, నగర శాఖ అధ్యక్షులు నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య తీర్చాలని ధర్నా

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 16 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక ఎఫ్ పి షాపు ఏర్పాటు చేయాలని, వాటితో పాటు కాలనీలో తాగునీరు డ్రైనేజీలు కల్వర్టులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం బుక్కరాయసముద్రం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఐ ధ్వ రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా నాయకురాలు అశ్విని మండల ఐద్వావ కార్య దర్శి మునిజ, గౌరవాధ్యక్షురాలు ఓ నాగమ్మ, నాయకురాళు అంకమ్మ రాములమ్మ తదితరులు పాల్గొని తాసిల్దార్ పుణ్యవ తికి ఎంపీడీవో సాల్మన్ రాజుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని ఇందిరమ్మ కాలనీలో 350 కుటుంబాల రేషన్ కార్డుదారులు షాప్ నంబర్ 1 2 2 6 0 1 9, షాప్ నంబర్ 1 2 2 6 0 4 6 డీలర్ల దగ్గరికి వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వస్తున్నది. దాదాపు 1 1/2 కిలోమీటర్ దూరంలో వెళ్లి రేషన్ తీసుకోవాల్సి వస్తున్నది ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న పూసల కాలనీలో దాదాపు 150 కుటుంబా లు ప్రజలు నివసిస్తున్నారు. కాలనీకి ప్రత్యేక ఎఫ్ షాపును మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ కాలనీ 2008 సంవత్సరంలో ఏర్పాటు అయినది ఈ కాలనీ లో ఇప్పటికీ తాగునీరు సమస్య కొనసాగుతూనే ఉన్నది పంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు, వాటితోపాటు కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్లు అంగన్వాడి సెంటర్ ని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుచున్నారు.


ఇందిరమ్మ కాలనీలో ఎఫ్ఈ షాప్ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు వినతిపత్రమిస్తున్న కాలనీవాసులు,


ఇందిరమ్మ కాలనీలో తాగునీటి సమస్య తీర్చాలని ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహిస్తున్న కాలనీ ప్రజలు.

# సంగమేష్ సర్కిల్‌లో పూలే విగ్రహాన్ని పునర్ నిర్మించాలని ఎంపీకి వినతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అనంతపురం పట్టణము స్థానిక సంగమే సర్కిల్‌లో గతంలో ప్రతిష్టించబడిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహము రోడ్డు నిర్మాణంలో భాగంగా ఆ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని, ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పూర్తి అయిన సందర్భంగా తిరిగి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహమును ప్రతిష్టించాలని పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారాయణను తన క్యాంపు కార్యాలయంలో ఆర్ఐఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామచంద్ర, రిజర్వేషన్ పరిరక్షణ సమితి యువత రాష్ట్ర అధ్యక్షులు ఉజ్వల్ కలసి వినతిపత్రం అందజేశారు.

పూలే విగ్రహం ప్రతిష్టించడమే కాకుండా సంగమే సర్కిల్ పేరు స్థానంలో మహాత్మ జ్యోతిరావు పూలే సర్కిల్ అని నామకరణం చేసి అక్కడ నుండి ఆర్టీసీ బస్టాండ్‌కు పోవు రహదారికి మహాత్మ జ్యోతిరావు పూలే రహదారి పేరు పెట్టాలని కోరారు. దీనికి ఎంపీ స్పందిస్తూ అతి త్వరలోనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కె.ఎస్.ఎన్ ప్రభుత్వమహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కాలేజి యేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నోడల్ రీసెర్చ్ సెంటర్, స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కెఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం మడకశిర, రాయదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న, పాసైన విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 10 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు సుమారు ఆయా కళాశాల నుంచి 379 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 210 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన వారికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసి సత్య లత గారు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ బి.అనురాధ, జె.కే.సి.మెంటర్స్ అనూష, సింధు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి రంగయ్య, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు, అలాగే ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు కెఎస్ఎన్ కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.



జాబ్ మేళ్ళాలో ఎంపికైన అభ్యర్థులతో కళాశాల సిబ్బందది

# క్రమం తప్పని వ్యాయామం సమతుల ఆహారంతో ఆరోగ్య సంరక్షణ చేసుకోవచ్చు

## జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ నారాయణస్వామి

అనంతపురం వైద్యం ఏప్రిల్ 16 ప్రభాతవార్త

వయోవృద్ధులు క్రమం తప్పని వ్యాయామం చేస్తూ సమతుల ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్య సంరక్షణ చేసుకోవచ్చని జిల్లా అసంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ నారాయణస్వామి అన్నారు మంగళవారం కురుగుంటలోని ఆరోగ్య కేంద్రంలో రాకేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ లో ఉన్న వయోవృద్ధుల సమక్షంలో జాతీయ వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అన్ని వయసుల వారికి డిజిటల్ సమానత్వం అనే నినాదంతో వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు రూపొందిస్తుందని అందులో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రతి గురువారం వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరం ఉంటుందని వ్యాధులు కలిగిన వారు శిబిరానికి వచ్చి చికిత్స పొందవచ్చు అని సూచించారు వయస్సరీత్యా అనేక దీర్ఘకాలిక రోగాలు సంక్రమించే అవకాశం ఉన్నందున వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ధూమపానం మద్యపానం చేయకుండా ఉండాలని అన్నారు అనంతరం కంటి శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు అవసరమైన వారిని గుర్తించి అవసరమగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనోజ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రమోద్ కుమార్ రెడ్డి, స్త్రీవ్యాధి నిపుణులు డాక్టర్ ప్రసన్న భారతి ,కంటి వైద్య నిపుణులు డాక్టర్ జమీల బేగం, దంత వైద్యులు డాక్టర్ సతీష్, మెడికో సోషియల్ వర్కర్ వరలక్ష్మి, ఫిజియోథెరపిస్టు ధనుంజయ,జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బోయ శ్రీరాములు, ప్రేమ్ బాబు, శ్రీ రాకేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ వెంకటాద్రి ,సెక్రటరీ నాగభూషణం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు


పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

# దోమల నివారణే ధ్యేయంగా పనిచేయాలి - జిల్లా మలేరియా అధికారి ఓబులు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో దోమల నివారణ ధ్యేయంగా ప్రతి ఒక్క మలేరియా సబ్ యూనిట్ అధికారులు కిందిస్థాయి సిబ్బంది పనిచేయాలని జిల్లా మలేరియా అధికారి ఓబులు పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని బుధవారం మలేరియా సబ్ యూనిట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని గుర్తించిన 32 మండలాలలోని 64 గ్రామాలలో ప్రతిరోజు రాత్రిపూట నిర్వహించే ఫైలేరియా వ్యాధి రక్త పూతల సర్వే నిర్వహించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ సిబ్బంది తరచూ గ్రామాలలో తప్పక ఇంటింటికి సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు .ఈనెల 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ప్రతి ఒక్క చోట జిల్లాలో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి అవగాహన సమావేశాలు జరపాలన్నారు ఈ సమావేశంలో సహాయ మలేరియా అధికారి కే సత్యనారాయణ మలేరియా సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య, మునాఫ్ ,బత్తుల కోదండరామిరెడ్డి, తిరుపాల్, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి ఓబులు

# నేడు ఎస్సీ ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఈనెల 17వ తేదీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లో ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు ఎస్సీ ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్ ను నిర్వహిస్తున్నట్లు సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన దాసరి వెంకటరమణ

శింగనమల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన శుభ లక్ష్మి(4) వేడి నూనె మీద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న నాగలగుడ్డం వైఎస్ఆర్‌సిపి నాయకుడు దాసరి వెంకటరమణ వైద్య ఖర్చుల కోసం వారి ఇంటికి వెళ్లి బుధవారం రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. మందుల ఖర్చులకు మరింత ఖర్చును అందజేస్తానని ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన కృష్ణ రెడ్డికి ప్రమాద వశాత్తు కాలుకి గాయం కావడంతో చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న దాసరి వెంకటరమణ వారి ఇంటికి వెళ్లి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ రోసారి మరికొంత ఆర్థిక సాయం అందిస్తానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివరామకృష్ణ, పవన్, సతీష్, మునీంద్ర, నాగరాజు, వన్నూరప , మల్లీ, నాగముని, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దాసరి వెంకట రమణ

## అప్పుల బాద తాళలేక గుండెపోటుతో రైతు లింగమయ్య మృతి

శింగనమల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన బోయ లింగమయ్య వ్యవసాయంలో గిట్టుబాటు ధర లేక వేసిన పంటలో నష్టాలు రావడంతో అప్పుతెచ్చుకున్నవారికి డబ్బులు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురై మంగళవారం రాత్రికి గుండెపోటు వచ్చి మృతి చెందారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రైతు లింగమయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.


బోయ లింగమయ్య ఫైల్‌ఫోటో

## అఖిల భారత కిసాన్ సభలో జిల్లా రైతు సంఘం నేతలు

శింగనమల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అఖిల భారత కిసాన్ సభ రెండవ రోజు తమిళనాడులోని నాగపట్నంలో కామ్రేడ్, మాజీ జాతీయ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్ సభ ప్రాంగణంలో కొనసాగింది. అందులో భాగంగా ఏపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవి.ప్రసాద్ ఏపి రైతు సంఘం గౌరవాధ్యక్షులు కామ్రేడ్ రామచంద్రయ్యతో కలిసి రెండవ రోజు అనంతపురం జిల్లా రైతు సంఘం నేతలు బకేదార్ చిన్నప్ప యాదవ్, గోవిందు, సూర్యనారాయణరెడ్డి, వెంకటరాముడు యాదవ్, నరసింహులు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా రైతు సంఘం నేతలు

## ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించండి - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉపాధిపనులకు వెళ్తున్న కూలీలకు సౌకర్యాలు కల్పించాలని ఎంపిడిఓ భాస్కర్ ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బదిలీపై వచ్చిన ఉపాధి హామీ సిబ్బందికి ఆయన బాధ్యతలు అప్పజెప్పారు. టెక్నికల్ అసిస్టెంట్‌లు కె.సరస్వతి, రవికుమార్, ఎం.శివారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ ఎ.అశ్విని బాధ్యతలు స్వీకరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇసి గంగాధర్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

## సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో సభ్యత్వం చేసుకున్న ప్రతి టిడిపి నాయకుడికి,కార్యకర్తకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేశామని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాచనపల్లి పంచాయతీలో సభ్యత్వం చేసుకున్న ప్రతి టిడిపి కార్యకర్తకు నాయకుడికి సభ్యత్వ కార్డుఅందజేయాలనీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు రాచానపల్లి పంచాయతీలోని బి ఎన్ ఆర్ కాలనీ, దోబీ ఘాట్ కాలనీలోని టిడిపి నాయకులకు కార్యకర్తలకు సభ్యత్వ కార్డు లు పంపిణీ చేశామన్నారు.


సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన దృశ్యం.

## చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు.

అనంతపురం రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాని ఎంపీడీఓ దివాకర్, ఈఓఆర్ డి వెంకట నాయుడు, సర్పంచ్ శివశంకర్, కార్యదర్శి చరణ్ కుమార్ తో కలసి వెళ్లి అక్కడ ఏవిధంగా తడి పొడి చెత్తను నిలువ చేస్తున్నారో పరిశీలించారు.


చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం.

## ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ వార్షికోత్సవం

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అనంతపురం రాంనగర్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద ఉన్న ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్, కొర్రకోడు స్కూల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, బెస్ట సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మేక చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జశ్వంత్ వ్యాస్ మాట్లాడుతూ.. ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో చిన్నారి విద్యార్థులకు సకల వసతులు కల్పించామని, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారంతో ఆల్ఫాబెట్జ్ దిన దిన అభివృద్ధి చెందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.


ఆల్ఫాబెట్జ్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ధర్నా

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులను పరిర్మనెంట్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా బుధవారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు మునిస్పల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రామాంజనేయులు, నరసింహారెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అప్కాస్ రద్దు చేసే ఆలోచన వుందని ఒకవేళ రద్దు చేయవలసి వస్తే మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చెయాలన్నారు. అలాగే ఇంజనీరింగ్ కార్మికులకు జిఒ 36 ప్రకారం వేతనాలు ఇవ్వా లని కోరుతూ మున్సిపల్ కమీష నర్ శివరామకృష్ణకు వినతి పత్రం అందచేశారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ తన పరిధిలో వున్న సమస్యలు పరిష్కరిస్తానని తన పరిధిలో లేనివి ఉన్నతాధికారులను పంపుతానని ఆయన తెలియచేశారు. ఈ కర్యక్రమంలో ఇంజనీరింగ్ సెక్షన్ అధ్యక్షులు జుబేర్, కార్యదర్శి శ్రీరాములు, ఉపాధ్యక్షులు మహబూబ్‌బాష, కోశాధికారి ప్రసాద్, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.


కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం





కదిరి పురపాలక సంఘం
"ఇ" ప్రొక్యూర్‌మెంట్
Tender Notice No.1446 to 1451/KDR/15th FC/E1, Dt: 15-04-2025
క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలువడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| 15th Finance Commission | 6 నెం. | రూ॥ 138.31 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 17-04-2025 ఉ॥ 11.00 గం॥లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది : 01-05-2025 సా॥ 05.00 గం॥లకు
బిడ్ తెరిచే తేది : 01-05-2025 సా॥ 05.30గం॥లకు
తదుపరి వివరములకు https://tender.apeprocurement.gov.in "ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా : కమిషనరు, కదిరి పురపాలక సంఘం, ఫోన్ నెం : 9849908160
Note: Any addendum/Corrigendum/ Bid Clarifications / Time extension shall be issued on the website only. No seperate press notification shall be issued.
సం /- కమిషనరు
కదిరి పురపాలక సంఘం.

04ATP16_04ATP16.qxd 16-04-2025 PM 11:07 Page 1



## సామాజిక భద్రత పింఛన్లను వెంటనే మంజూరు చేయండి

**- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖలు**
**- ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి**

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి కోరారు. బుధవారం ఆయన ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాన్, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు లేఖలు రాయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కాలం గడుస్తుండగా ఇప్పటి వరకు ఒక్కటంటే ఒక్క సామాజిక భద్రత పిం ఛన్ కూడా మంజూరు చేయలేదన్నారు. పింఛన్ పొందేందుకు అర్హత కల్గిన లక్షలాది మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, కిడ్నీ, క్యాన్సర్ బాధితులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అనేక మంది సచివాల యాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పింఛన్ల కోసం ప్రదీక్షిణలు చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వితంతువులు తమ భర్తలను కోల్పోయి కుటుంబాలను పోషించుకోవడానికి కష్టాలు పడుతున్నారన్నారు. ఆదాయ వనరులు, పని లేకపోవడంవల్ల గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ఇలాంటి సమయంలో వారికి పింఛన్ మంజూరు చేస్తే ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు రాజకీయాల్లో చాలా సీనియర్, పేద ప్రజ ల జీవితాల గురించి అవగాహన కల్గిన వ్యక్తి కను క పేదల కష్టాలు గుర్తించి రాష్ట్రంలోని అర్హులైన వృద్ధులు తదితరులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.



వై.శివరామిరెడ్డి

## అనంతపురం జిల్లాలో ఎపియన్‌జిఓ జిల్లా కార్యాలయం నూతన భవనం ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ**

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఎపియన్‌జిఒ జిల్లా కార్యాలయం నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ విచ్చేసి ప్రారంభించారు. అనంతపురం ఎంపీ మాట్లాడుతూ.. ఎపి ఎన్‌జిఒ సంగం ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నదని, మా చేత నూతన కార్యాలయం భవనాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ప్రభుత్వంలో వివిధ సంక్షేమ ఫలాలను ప్రజలకు త్వరగా అందించడానికి అధికారులకు, నాయకులకు మధ్య అనుసంధానంగా ఉద్యోగులు పనిచేయాలని, కార్యాలయంలో ప్రజల ఎవరైనా సమస్యల కోసం వస్తే వీలైనంత త్వరగా పరిష్కరించి, ఉన్నత అధికారులకు తెలియజేసి ప్రజల సమస్యను పరిష్కరించడానికి ఉద్యోగులు పనిచేయాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఈ సంఘం 1950 లో ఏర్పాటు చేశారని, ఆంధ్రప్రదేశ్లో 205 తాలూకాలో పనిచేస్తున్నదని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం స్థానిక శాసన సభ్యులు దగ్గు పాటి వెంకట ప్రసాద్, రాష్ట్ర సంఘం అధ్యక్షులు వెంకట శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ విద్యాసాగర్, జిల్లా అధ్య క్షులు బి.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్, ఉపాధ్యక్షులు వై.ప్రసాద్, జై మాధవ్, దస్తగిరి రెడ్డి, పెన్షన్ సంఘం పెద్దన్న జిల్లాలోని వివిధ తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

## ప్రజలు మెచ్చే పాలన అందిస్తాం

**15 ఏళ్ళు ముఖ్యమంత్రి చంద్రబాబే - కష్టపడ్డ ప్రతి కార్యకర్తనూ ఆదుకొంటాం - ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు**

కనేకల్లు ఏప్రిల్ 16 ప్రభాతవార్త

కనేకల్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రజారంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబే రాబోయే 15 ఏళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తపరిచారు. కనేకల్లు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల వైకాపా అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరింపులకు తలొగ్గక ధైర్య సాహసాలతో ప్రాణాలను సహితం లెక్కచేయక వీరోచిత పోరాటం చేసిన కార్యకర్తల త్యాగాల ఫలితంగానే గత ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిందన్నారు. విలువకట్టలేని వారి త్యాగాలను నేడు అధికారంలో ఏనాడు మరచిపోలేదని స్పష్టం చేశారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాస్త అటు ఇటుగా న్యాయం జరుగుతుందని, తప్పక ఆ బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. పార్టీపై అంకితభావం, అధినేతపై విశ్వాసం, తన పట్ల అభిమానంతో అంతా కలసికట్టుగా పనిచేశారని అభినందించారు. ప్రజా సమస్యలపై ఏ విధంగా అయితే ప్రభుత్వం పని చేస్తుందో ... అంతే బాధ్యత గా పార్టీ క్యాడర్ కోసం పని చేస్తామ న్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కోటి అమ లు చేస్తూ ప్రజల ఆదరా భిమానాలు పొందుతు న్నామ న్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లా లన్నారు. చేసిన అభివృద్ధి చెప్పుకోలేక పోతే పార్టీకి నష్టం వాటిలు తుంద న్నారు. అదే విదంగా ప్రతి పక్షాల విషయంలో అప్రమత్తంగా ఉంటూ. .ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారాన్ని ఎప్పటి కప్పుడు తిప్పికొటాలని సూచి ంచారు. పార్టీ సభ్యత్వ నమోదు విషయం లో ఎంతో కష్టపడి పని చేశారన్నారు. కుటుంబ సాధికా రిత సారధి ఎంపిక ప్రక్రియ త్వరితగతిగా పూర్తి చేయాలన్నా రు. అలా గే బూతు కమిటీల్లో 40శాతం యువతకు ప్రాధ్యాన్యత ఉండేలా చూడాల న్నారు. దానివల్ల కొత్తదనంతో ఉత్స హంగా పనిచేయటానికి అవకాశమే ఉందన్నారు. బూతు కమిటీలకు కన్వీనర్, కో కన్వీనర్ల ఎంపిక జాగ్రతగా చేపట్టాలన్నారు. గ్రామ, మండల కమిటీల ఎంపిక ప్రక్రియకు ఎవరిని ఎంపిక చేయాలనుకొంటున్నారో కలసికట్టుగా నిర్ణయం తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ కాలవ శ్రీనివాసులు

## నగరంలో ఇంటింటి చెత్త సేకరణ

**- వసూళ్ళు 100 శాతం చేయాలి - కమిషనర్ బాలస్వామి**

అనంతపురం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

నగరంలో ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేస్తూ,పన్ను వసూళ్లు కూడా చేయాలని నగరపాలక కమిషనర్ బాలస్వామి పేర్కొన్నారు. బుధవారం సాధారణ పర్యవేక్షణలో భాగంగా సాయి నగర్‌లో ఇంటింటి చెత్త సేకరణ, పన్ను వసూళ్లు ఆయన పరిశీలిం చారు.ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నివాసస్తులను ప్రతిరోజు చెత్తను తరలించే వాహనం వస్తోందా... ఇంటింటికి వచ్చి చెత్తను తీసుకెళ్తు న్నారా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. నగరం అంతా ఉద యం 6.30 గంటలకే చెత్త సేకరణ చేయాలని తమ శానిటరీ సెక్రట రీలు ఈ సేకరణపై ఫోటోలు అప్‌లోడ్ చేసి ఒక కమాండ్ కంట్రోల్ రూంలో ఒక ఉద్యోగిని ఏర్పాటు చేసి యాప్ ద్వారా పరిశీలించాలన్నారు. ఇలా చేయని ఎడల శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య అధికారుల ను ఆదేశించారు. అనంతరం బళ్ళారిరోడ్‌లోని అన్నా క్యాంటిన్‌ను సందర్శించి అల్పాహార పంపిణీని పర్యవేక్షించారు. క్యాంటిన్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రత, ఆహార నాణ్యతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి విష్ణుమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, శానిటరీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.





ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేస్తూ,పన్ను వసూళ్లు కూడా చేయాలని ఆదేశిస్తున్న నగరపాలక కమిషనర్ బాలస్వామి

## ప్రజల సమస్యలు పరిష్కార మార్గం ప్రభుత్వం యొక్క లక్ష్యం

**- కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

నంబులపూలకుంట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వివిధ శాఖల వారి అధికారులు హాజరు కావడం జరిగింది. ప్రజలు తమ సమస్యలపై విన్నత పత్రలు సమర్పించడానికి మండల నాలుగు మూలల నుంచి ప్రజలు రావడం జరిగింది. వచ్చిన ప్రతి ఒక్క అర్జీని ఆయా శాఖల వారికి అప్పటికప్పుడు పిలిపించి పరిష్కార మార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది, ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మాట్లాడుతూ.. నేను రాజకీయ రంగంలో ప్రవేశించినప్పుడు నుండి ఇప్పుడు వరకు మండల ప్రజలు ఆదరణ అభిమానం అలాగే ఉన్నది మండల ప్రజలు వారి అభిమానం మేరకు మండల అభివృద్ధికి నేను ఎప్పటికైనా కట్టుబడి ఉన్నానని తెలపడం జరిగింది. సామా న్య ప్రజలు వారి సమస్య లకు పరిష్కారం కొరకు కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బంది పడకూడదని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రభు త్వం వారు ప్రవేశపెట్టడం జరిగి ంది. మా ముఖ్య మంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తు న్నారు తెల పడం జరిగింది ఈ కార్యక్ర మంలో వివిధ శాఖ అధికారులు కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

## సూర్యనారాయణను విమర్శించే స్థాయి వారికి లేదు

**- ఏపిజి ఎంప్లాయీస్ అసోషియేషన్ నేతలు**

అనంతపురం సిటీ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగుల సంఘం నుంచి తొలగించిననేతలకు ఏఆర్ సూర్యనారాయణను విమర్శించే స్థాయి లేదని ఆ సంఘం జిల్లా నేతలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంప్లాయీస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, నగరాధ్యక్షులు రఫి, సహాధ్యక్షులు వేణుగోపాల్‌లు బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుంచి తొలగించబడిన శ్రీకాంత్‌రాజు, ఆస్కార్‌రావు, రమణ కుమారులు మంగళవారం విలేకర్ల సమావేశంలో ఏఆర్‌సూర్యనారాయణపై చేసిన విమర్శలను ఖండిస్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో సూర్యనారా యణరాజు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి కేసులను కూడా నమోదు చేయిం చుకున్నారన్నారు. అలాంటి వ్యక్తిపై మీరు అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. నిరంత రం ఉద్యోగుల సంక్షే మం, అభివృద్ధి కోసమే సూర్యనారాయణ పోరాటాలు చేస్తుంటారని, భవిష్యత్తులో ఆయనపై విమర్శలు చేస్తే చట్టపరంగా పోరాడుతామని వారు హెచ్చరించారు. సమావేశంలో ఆ సంఘం నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యోగ సంఘం నేతలు

## స్కేటింగ్ చిచ్చరపిడుగు హీన ఫైజా

**ఆరేళ్ల వయసులోనే అత్యద్భుత ప్రదర్శన - వివిధ స్థాయిల్లో పథకాలు కైవసం**





అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

స్కేటింగ్ క్రీడలో హీన ఫైజా చిచ్చరపిడుగుగా మారింది. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఇర్ఫాన్ కుమార్తె ఆరేళ్ల వయసులోనే అబ్బురపరిచే ప్రతిభతో ఆ బాలిక అత్యద్భుత ఫలితాలు సాధిస్తోంది. అనంతపురం లక్ష్మి సినర్జీ స్కూల్లో చదువుతున్న ఈ బాలిక 2022లో ప్రాక్టీస్ మొదలుపెట్టి 2024 అనంతపురం జిల్లా స్థాయిలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. అనంతరం కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఒక బ్రాంచ్ ఒక సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. 2024 గోవాలో జరిగిన నేషనల్ పోటీల్లో బ్రాంచ్ మెడల్ సాధించడంతోపాటు గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. 2025 పంజాబ్ రాష్ట్రంలో జరిగిన పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించింది.

## మరో 25ఏళ్లు టీడీపీదే అధికారం..ఎమ్మెల్యే దగ్గుపాటి

**- ప్రజలకు మాపై బలమైన నమ్మకం, విశ్వాసం ఉంది - ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**- వికలాంగుల వద్దకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే - హౌసింగ్‌లో అక్రమాలు, భూదోపిడీలపై ఆగ్రహం**

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మరో 25 ఏళ్లు తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారంలో ఉంటుందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధవారం అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యకర్తలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారు. కొందరు వికలాంగులు తమ సమస్యలు చెప్పుకునేందుకు రాగా ఎమ్మెల్యే కార్యాలయం నుంచి కిందకు వచ్చి వారి నుంచి వినతుల స్వీకరించారు. మరోసారి మీరు ఇలా ఇబ్బంది పడే అవకాశం లేకుండా సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా హౌసింగ్, రెవెన్యూ సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తామని చెప్పి పేదల నుంచి డబ్బులు వసూలు చేశారని వారికి ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మరోవైపు టిడ్కో ఇళ్లు తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మిస్తే వాటికి కూడా 20 నుంచి 50 వేల రూపాయలు వసూలు చేసి ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. టిడ్కో ఇళ్లు కూడా అసలైన లబ్ధిదారులకు అందుతాయన్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారం భూ ఆక్రమణలు చేశారని..డబుల్ రిజిస్ట్రేషన్లు, కబ్జాలకు పాల్పడ్డారని విమర్శలు చేశారు. వీటన్నింటిపై తమకు ఫిర్యాదులు వచ్చాయని వెంటనే వీటిని కలెక్టర్, ఇతర రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. కూ టమి ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే ప్రజల మన్నన పొందిందన్నారు. గత ఐదేళ్లలో నిర్వీర్య మైన వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దారని ప్రజలకు తెలుగుదేశం ప్రభుత్వం పై ఒ క నమ్మకం ఏర్పడిందనా న్రు. మాపై నమ్మక ంతోనే ప్రజలు తమ వద్దకు వస్తున్నారని.. కచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధా న్యత ఉంటుం దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభు త్వ ఆసుపత్రి అభివృ ద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి తెలుగు భాష సం ఘం నాయకుడు పొట్లూరి హరికృష్ణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రాజారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్,క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేయం బాషా, టిడిపి నాయకులు వేలూరు మారుతి నాయుడు, ఓంకార్‌రెడ్డి, వెంక టేశ ంరెడ్డి, సికిందర్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## పిఆర్సి అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తా

**- ఎన్జీఓ నాన్ ఎన్జీఓ సమస్యల పరిష్కరానికి నా వంతు కృషి చేస్తా**
**- నూతన ఎన్జీఓ హోం ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

పిఆర్సి అంశాన్ని ఉద్యోగుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని టవర్ క్లాక్ వద్ద నూతన ఎన్జీవో హోం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణలతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎన్జీఓ హోం ప్రారంభించిన అనంతరం అక్కడ ఉద్యోగులుకున్న సౌకర్యాల గురించి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. తన గెలుపులో ఎన్జీఓల పాత్ర చాలా ఉందని అన్నారు. వారు నాకు ఎన్నికల ముందు అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. వైసీపీ పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లుకు కూటమి ప్రభుత్వం ఉపశమనం కలిగించిందన్నారు. వారికి రావాల్సి న డీఏలు, అరియర్స్, జీపీఎఫ్, ఏపీజీఎస్ఐలు తదితర వాటిని ఒక్కొక్కటికి చెల్లిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రయత్నం చేస్తోందన్నారు. ఇప్పటికే జీపీఎఫ్, ఏపీజీఎలలకు సంబంధించి దాదాపు రూ. 7500 కోట్లు బకాయిలు చెల్లించిందన్నారు. మరోవైపు ఉద్యోగులకు అందాల్సి న డీఏలపై ఇప్పటికే చర్చలు జరుపుతున్నారన్నారు. త్వరలోనే వాటిని సైతం ఉద్యోగులకు అంది ంచే అవకాశం ఉందన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఏపీఎన్జీఓ జిల్లా కార్యాలయాన్ని కోల్పోవాల్సి వచ్చిందని ఇప్పుడు నూతన భవనం నిర్మించుకున్నారని వారికి ఏ సమస్య ఉన్న తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పార్కింగ్ సమస్య తన దృష్టికి తీసుకొచ్చారని ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం జిల్లా ఆద్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర రెడ్డి, చంద్రమోహన్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దస్తగిరిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, ప్రసాద్ యాదవ్, జిల్లా సహాధ్యక్షులు అధ్యక్షులు వెంకటేశ్ బాబు, మహిళా సభ్యురాలు జమీలా బేగం, అనూష, రవికుమార్, రవీంద్రనాథ్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాసకుమార్, ప్రవీణ్ కుమార్, లింగమెష్, మహేష్ రెడ్డి, శోభారాణి, కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా లోని అన్ని శాఖల ప్రభుత్వోద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





ఎన్‌జిఓ హోంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి

## భద్రతా ప్రమాణాలు పాటించాలి

**- కంపెనీల కర్మాగారం చట్టం పటిష్టంగా అమలు చేయాలి - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**

పుట్టపర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

ఫ్యాక్టరీలలో భద్రత ప్రమాణాలను పాటించాలని ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలను తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డి ఐ ఈ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫాక్టోరీస్ కృష్ణమూర్తి గారిని ఆదేశించారు. అన్ని కంపెనీలు పరిశ్రమల ప్రాంగణంలో 500 కెఎల్ లోపల రసాయన నిల్వ ట్యాంకులను నిల్వ చేయాలని పేర్కొన్నారు జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధ్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్పష్టం చేశారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధిపథంలోకితీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాల న్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువమందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికిఆర్థికప్రోత్సాహన్నిఅందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్నిదరఖాస్తులను నిర్ణీత సమయంలోపు పరిష్కరిం చాలని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ క్లియరెన్స్ సమీక్ష 21 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఎపిఐఐసి 1, దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎపిపిసిబి 18 దరఖాస్తులు ముందుకు పంపబడ్డాయి మరియు ఒక దరఖాస్తు డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైర్ సర్వీస్ 1 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దరఖాస్తును క్లియర్ చేయడానికి. ఐడిపి 202223 కింద వడ్డీ సబ్సిడీ తిరిగి చెల్లించడానికి 20 క్లెయిమ్‌ల జాబితా డిఐఇపిసి సమావేశంలో ఆమోదించబడింది. కియా మరియు హ్యుందాయ్ ట్రాన్సిస్ కంపెనీలను వ్యక్తిగతంగా సందర్శించి రసాయన నిల్వ వివరణాత్మక నివేదికను సమర్పించాలని ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ను ఆదేశించారు. సిఎస్ఆర్ కార్యకలాపాలు సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, డిపిఓ సమంత, ఎల్ డి ఎం రమణ కుమార్, కర్మగారాల శాఖ అధికారి కే కృష్ణమూర్తి, జిల్లా ఫైర్ ఆఫీసర్ హేమంత రెడ్డి, సిపిఓ విజయ్ కుమార్, నాబార్డ్ అధికారి అనురాధ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

## గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై విస్తృత ప్రచారం అవసరం

**- డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ. భ్రమరాంబ దేవి**

అనంతపురం వైద్యం ఏప్రిల్ 16 ప్రభాతవార్త గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై మరింత విస్తృత ప్రచారం అవసరమని అనంతపురం జిల్లా డి యం హెచ్ ఓ .డా .ఈ.భ్రమరాంబ దేవి అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం మీద జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రసార మాధ్యమాలు అయిన సినిమా థియేటర్స్ , ఆకాశవాణి రేడియో దినసరి కార్యక్రమాల విరామం మధ్యలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై తయారు చేయబడిన వీడియో , ఆడియో క్లిప్పింగులను ప్రసారం చేసి ఆడపిల్లల విలువ ప్రజలకు తెలియజేయాలని, తద్వారా జిల్లాలో లింగ నిష్పత్తిని, ఆడపిల్లల పుట్టుకను పెంచే విధంగా చర్యలు తీసుకువచ్చని వివరించారు . రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అన్ని బహిరంగ ప్రదేశాలలో వాల్ రైటింగ్స్ రాయించాలని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులు మండల పరిధిలో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ఆడపిల్ల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసే కార్యక్ర మా లను ఏర్పాటుచేసి ఆ నివేదిక లను జిల్లా కార్యాలయానికి పంపా లని ఆదేశించారు. అనంతరం పలువుల సభ్యులు లింగ నిర్ధారణ నిషేధం చట్టంపై అమలుపై పలు సూచనలు అభిప్రాయాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకా ల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవిశంకర్, చిన్నపిల్లల నిపుణులు డా .రవి కుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డా. రేణుక, ప్యాథల జిస్ట్ డా. శ్రావ ణి, ఆర్ డి టి సంస్థ డా. దుర్గేశ్ ,డిపిఆర్ఓ. గురుస్వామి శెట్టి, రెడ్స్ సంస్థ భానూజా, ఐసిడియస్ చంద్రకళ ,డెమో త్యాగరాజు, గంగాధర్, వెంకటేష్, విజయ్ ,కిరణ్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఈ. భ్రమరాంబా దేవి)

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద మాదిగ అని నిరూపించుకున్నారు

**- ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్**

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు న్యాయం చేసి "పెద్ద మాదిగ" అని నిరూపించుకుంటానని గతంలో మాదిగలకిచ్చిన హామీని నెరవేర్చుకుంటున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగల తరపున మాదిగ ఉద్యోగుల సమాఖ్య ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లపాటు నిస్వార్థంగా నిబద్ధతతో సుదీర్ఘ ఉద్యమాలు నడిపిన ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి, ఎస్సీ వర్గీకరణ సాధించి విజే తగా నిలిచిన శుభ సందర్భంగా ఆయనకు గౌతమ బుద్ధిని ప్రతిమను బహూ కరించి అభినందించడం జరిగింది. సుప్రీంకోర్టులో వర్గీకరణపై విచారణ జరుగున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తరపున వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టుకు అఫడవిట్ దాఖలు చేసి, తీర్పు వర్గీకరణకు అనుకూలంగా రావడానికి ప్రధాన కారణమైన భారత ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి, కేంద్ర హోం మంత్రి జి.కిషన్ రెడ్డికి, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.



మందకృష్ణ మాదిగకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం